## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక




మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 245 | శుక్రవారం | 12-06- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 245 | Friday | 12-06- 2026 | Price: ₹3/- | Pages: 8

## సంక్షోభంలోనూ
# భారత్ పరుగులు

**ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత**

**వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత కీలకం**

**రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత అవసరం**

**భవిష్యత్తులో ఎంఎస్ఎంఈలకు మంచి అవకాశాలు**

**నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, జూన్11:**
ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నప్పటికీ, భారత్ అభివృద్ధి పరుగులు పెడుతూ ముందుకు దూసుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడానికి కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి అవసరం అని ఆయన తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత, మహిళల సాధికారత ఎంతో కీలకమని ప్రసంగించారు. దేశ ప్రగతి ప్రస్థానంలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం దిల్లీలో జరిగింది. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరయ్యారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర మానవాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు వీలుగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ ఒప్పందాలు దేశంలోని

మిగతా 2లో




## రాష్ట్ర ప్రాజెక్టులకు
# సహకరించండి

**మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి**

**వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సీఎం చర్చలు**


**ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ సీఎం రేవంత్ భేటీ**



**న్యూఢిల్లీ, జూన్11:**
తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి

మిగతా 2లో



# భారత నౌకపై అమెరికా కాల్పులు

**ఒమన్ తీరంలో వాణిజ్య నౌకపై దాడి**

**కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి**

**ధ్రువీకరించిన మంత్రి సర్బానంద సోనోవాల్**

**న్యూఢిల్లీ, జూన్11:**
ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో

మిగతా 2లో

## వందకు వందశాతం
# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

**అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం**

**వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పకోదు**

**జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి**

**మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు**

**వందకోట్ల ప్రజాధనంతో సీఎం సొంతిల్లు నిర్మాణం**

**మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు**



**హైదరాబాద్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆరఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ

మిగతా 2లో



## కవిత పార్టీ టీఆర్ఎస్‌కు
# కొత్త చిక్కులు

**'తెలంగాణ రక్షణ సేన'కు ఊహించని అడ్డంకులు**

**పార్టీ గుర్తింపుపై ఈసీకి 700 అభ్యంతరాలు**

**టీఆర్ఎస్ తమదేనంటూ బీఆర్ ఎస్ అభ్యంతరం**

**భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం**

**ఈసీకి వివరణ ఇచ్చేందుకు కవిత బృందం సిద్ధం**

**న్యూఢిల్లీ, జూన్:**
ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆరఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం

మిగతా 2లో

# సుప్రీం కోర్టులో మీనాక్షి పిటిషన్

**నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో వాదన**

**నేడు విచారణ చేపడతామన్న ఉన్నత న్యాయస్థానం**

4



# ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

**పశ్చిమాసియా మళ్లీ ఉద్రిక్తత**

**మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు**

**సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడి**



**వాషింగ్టన్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా

మిగతా 2లో

# అద్దె భవనాలకు విముక్తి

**ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు**

**హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణాలు**

**ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**హైదరాబాద్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు

మిగతా 2లో

# డిజిటలైజేషన్‌కు ప్రాధాన్యం



**కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ**

**విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్**

**వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'**

**నీతి ఆయోగ్ భేటీలో సీఎం చంద్రబాబు వెల్లడి**

3



# కామారెడ్డిలో మిస్సింగ్ కలకలం

**తల్లీ, ముగ్గురు బిడ్డల అదృశ్యం**

**గాలింపు చేపట్టిన పోలీస్ బృందాలు**

2

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

# QUICK TODAY

శుక్రవారం 12 జూన్ 2026

quicktodaynews.com



తరువాయి పేజీ..



## అద్దె భవనాలకు విముక్తి

శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సవిÖక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అa`దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిధిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమÖనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అa`దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మÖడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సవిÖకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్`మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సవిÖకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్`మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమÖనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

## ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సవిÖప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

### కవిత పార్టీ టీఆర్ఎస్‌కు
## కొత్త చిక్కులు

దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆరఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆరఎస్‌ను 'టీఆరఎస'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆరఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే ' ' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆరఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# సంక్షోభంలోనూ
# భారత్ పరుగులు

ఎంఎస్ఎంఈలకు మంచి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పోటీతత్వాన్ని పెంచుకుంటూ గ్లోబల్ మార్కెట్లకు సిద్ధం కావడానికి తోడ్పడతాయని వివరించారు. దేశంలో యువత ఒక చారిత్రక అవకాశం అన్న మోదీ, వారిని ఎంతమాత్రం కోల్పోకూడదని అన్నారు. నాణ్యమైన విద్య, డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా భారతీయ యువతకు సరైన వాతావరణాన్ని సృష్టించడం మన ప్రాధాన్యంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ వైపు ప్రయాణంలో సాధికారత సాధించిన యువతే ప్రధాన చోదక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధే వికసిత్ భారత్ దార్శనికతకు మూలస్తంభం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసి, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు నడిపించేలా రాష్ట్రాలు వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, భద్రత, సాధికారతకు అత్యంత




ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనమంతా కలిసి పని చేస్తున్నామని, వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడంలో కేంద్రం, రాష్ట్రాల సమష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు.

## కామారెడ్డిలో మిస్సింగ్ కలకలం

### తల్లీ, ముగ్గురు బిడ్డల అదృశ్యం.. గాలింపు చేపట్టిన పోలీస్ బృందాలు

**కామారెడ్డి, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమవడం తీవ్ర కలకలం రేపుతోంది. గాంధీనగర్‌లో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లి లయ(31), కొడుకు శివ(13), ఇద్దరు కుమార్తెలు బిందు(16), దివిజ(08) ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లిన నలుగురు ఇంటికి తిరిగి రాలేదు. వారి కోసం వెతికినా ఆచూకీ లేకపోవడంతో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్స్ వివరాలు పరిశీలిస్తున్నారు. నలుగురు ఒకేసారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వీరి మిస్సింగ్‌కు కుటుంబకలహాలే కారణమని తెలుస్తోంది. గాంధీనగర్‌కు చెందిన లయ అనే మహిళకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెa`ళ్లైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ ఈ మధ్య కాలంలో మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు పంచాయితీ నిర్వహించి.. ఇరువురూ కలిసుండేలా ఒప్పించారు. ఇందులో భాగంగా భార్యాభర్తలు, పిల్లలతో కలిసి గాంధీనగర్‌లో ఉంటున్నారు. మళ్లీ గొడవలు మొదటికి రావడంతో మనస్థాపం చెందిన లయ తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది.

## భారత నౌకపై అమెరికా కాల్పులు

నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ విÖక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మÖడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే.


## వందకు వందశాతం
## ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి విÖనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు.

ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. విÖనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. విÖనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సవిÖపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆరఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రాజెక్టులకు సహకరించండి

అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్`2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్`2లో 7 కారిడార్లలో 122.9 కిలోవిÖటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్లు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి



సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచఎండీఏ మాస్టర్ ఎa`లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్–అమరావతి–బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి విÖదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 విÖటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ధి చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యా సంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం`2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

### మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ సీఎం రేవంత్ భేటీ

ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్న సిఎం రేవంత్ రెడ్డి గురువారం నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్టానికి సంబంధించినే పలు ప్రాజెక్టులపై చర్చించారు. ఇకపోతే కేంద్ర విద్యుత్, గృహనిర్మాణ / పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణలె చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, గృహనిర్మాణంపై చర్చించారు.



# ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ అభ్యర్థుల ఏకగ్రీవం

**పోటీలో మరెవరూ లేకపోవడంతో ప్రకటన**

**అమరావతి, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎన్నికల సంఘం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. రాజ్యసభ సభ్యులుగా భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్, లింగమనేని రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో ఎన్నిక అవసరం లేకుండానే వీరి ఎన్నిక ఖరారైంది. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణకు నిర్ణయించిన గడువు ముగియడంతో, మిగిలిన అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు భర్తీ అయ్యాయి. కొత్తగా ఎన్నికైన సభ్యులు త్వరలోనే రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వీరి ఎన్నికపై ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

**రూ.5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సీపీ సజ్జన్నార్**

**హైదరాబాద్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట', 'క్వెస్ట్ నెట' 'క్యూనెట'.. ప్రస్తుతం 'ఇగ్నైట'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచెల్లెళ్లు చనిపోయిన ఘటనపై సీపీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

# మోదీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

**మీనాక్షి నటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**న్యూఢిల్లీ, జూన్11:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# నకిలీ ఇంటిపట్టా ఇచ్చిన మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్‌పై కేసు

**గుంటూరు, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
పల్నాడు జిల్లా వైకాపా నేత, మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్‌పై కేసు నమోదైంది. తురకా కిషోర్ డబ్బులు తీసుకుని... నకిలీ ఇంటి పట్టా ఇచ్చారని మాచర్ల పట్టణం నెహ్రూ నగర్‌కు చెందిన విజయాబాయి, శ్రీను నాయక్‌లు ఆరోపించారు. 2019లో రింగు రోడ్డు సమీపంలోని గ్యాస్ గోదాము ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమికి తన సమీప బంధువు చల్లా శివ ద్వారా తురకా కిషోర్ నకిలీ పట్టా ఇచ్చి తమను మోసం చేశారని బాధితులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బంది, పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు. విచారణ జరిపిన అధికారులు...వాస్తవమేనని తేల్చడంతో తురకా కిషోర్, అతని బంధువు చల్లా శివపై కేసు నమోదు చేశారు.

# గాంధీభవన్‌కు కామారెడ్డి పంచాయితీ

**క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన చంద్రశేఖర్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
కామారెడ్డి పంచాయితీ మరోసారి గాంధీభవన్‌కు చేరింది. గురువారం పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి.. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. సీనియర్ నేత షబ్బీర్ అలీ వల్లనే కామారెడ్డిలో 20 ఏళ్లుగా పార్టీ గెలవడం లేదని చెప్పారు. గత 20 రోజులుగా కామారెడ్డి పంచాయితీ.. కాంగ్రెస్ పార్టీలో హైటెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మధ్య వివాదం చెలరేగింది. వీరిద్దరూ రెండు గ్రూప్‌లుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పార్టీకి నష్టం చేస్తున్నారంటూ షబ్బీర్ అలీపై చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రశేఖర్ తనను తిట్టారంటూ షబ్బీర్ అలీ ఆరోపించారు. షబ్బీర్ అలీ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు క్రమశిక్షణ కమిటీ ముందు చంద్రశేఖర్ హాజరయ్యారు. తనపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా లిఖితపూర్వకంగా క్రమశిక్షణ కమిటీకి వివరించారు. షబ్బీర్ అలీ తీరుతో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోందని, ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించాలని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. రెండు రోజుల క్రితం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షబ్బీర్ అలీ ఆడియో వైరల్ అవుతోంది. దీనిపై కూడా క్రమశిక్షణ కమిటీకి చంద్రశేఖర్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

# పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

**కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ**

**విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్**

**వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'**

**నీతి ఆయోగ్ భేటీలో సీఎం చంద్రబాబు వెల్లడి**




**న్యూఢిల్లీ, జూన్11:**
పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.



విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూలన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పని చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రకృతి పంటలే ఆరోగ్యానికి రక్ష

**రసాయన పంటలతో రకరకాల రోగాలు**

**రైతు సమ్మేళనంలో కేంద్ర మంత్రి బండి సంజయ్**




**కరీంనగర్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు.





# ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

**భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు**

**రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**సిద్దిపేట, జూన్11(క్విక్ టుడే న్యూస్):**
రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

**దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా**

**విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు**

**సిద్దిపేట, జూన్11(క్విక్ టుడే న్యూస్):**



సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చ ంద ర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎసఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎసఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎసఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆరఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎసఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎసఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

## మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ!

మామూలు వావాయి చెప్పులు.. ముతక చీర.. చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో .. పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలస దారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాలీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు. టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు. అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో అక్రమాలు చేఇవుంటే తప్ప ఇప్పుడు బిజెపికి భయపడాల్సిన అవసరం లేదు. కానీ అరాచక పాలన సాగించిన పాపానికి ఆమెకు భవిష్యత్ ఉంటుందా అన్నది అనుమానమే.

# సీలింగ్ ల్యాండ్ సేలింగ్?

**పర్వతాపూర్ సాలార్‌జంగ్ కంచెలో ఆక్రమణలు**

**నిర్మాణదారుడికి సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు**

**సీలింగ్ భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు స్థానికుల ఫిర్యాదు**

**స్పందనలేకపోవడంపై పలు అనుమానాలు**

**హైకోర్టులో నిర్మాణాదారుడు రిట్ పిటిషన్**

**ఈ నెల 15లోపు రెవెన్యూ అధికారులు కౌంటర్ దాఖలు చేసేనా?**

**అధికారుల తీరుపై పలువురి స్థానికుల విస్మయం**



**మేడిపల్లి, జూన్11(క్విక్ టుడే న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ, సీలింగ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. వీటిని రక్షించాల్సిన రెవెన్యూ అధికారులే భక్షిస్తున్నారు. వీటిని కాపాడాలని ఎవరైనా ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అక్రమార్కులకు సహకరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇలాంటి ఘటనలతో మేడిపల్లి మండలంలోని స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్-10 పర్వతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాలార్‌జంగ్ కంచెలోని సర్వే నెంబర్ 10లో దాదాపు 17 ఎకరాలు, సర్వే నెంబర్ 11లో 15 ఎకరాల సీలింగ్ భూమి ఉన్నది. ఈ భూమికి ఆనుకుని ఉన్న పట్టా భూమి సర్వే నెంబర్లు 4, 12, 13, 14 పార్ట్‌లతో గతంలో శ్రీనివాస హిల్స్ కాలనీ లేఅవుట్ చేశారు. అయితే సీలింగ్ భూమిలోని కొంత భాగాన్ని ఆక్రమించి లేఅవుట్‌లో కలిపేసుకున్నారు. అంటే సీలింగ్ భూమిని ఆక్రమించి పక్కనే ఉన్న పట్టా భూమి సర్వే నెంబర్లతో కొన్ని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారు. అయితే దీనిపై గతంలో స్థానికులు ఆందోళన చేయడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి ఇది సీలింగ్ ల్యాండ్‌గా గుర్తించారు. లోకేషన్‌లో ఉన్న భూమికి, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ భూమికి పొంతన లేదనే విషయాన్ని అధికారులు తేల్చి చెప్పారు. ఇందులో భాగంగా ఈ సిలింగ్ భూమిలో చేపట్టిన నిర్మాణాలను సైతం కూల్చివేశారు. కొత్తగా ఎటువంటి నిర్మాణాల చేపట్టకుండా గతంలో పనిచేసిన తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు అడ్డుకున్నారు. అయితే ఇటీవల ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస హిల్స్ కాలనీలోని ప్లాట్ నెంబర్ 8 సీలింగ్ భూమిలో రెండు బిల్డింగ్‌లు ఇటీవల నిర్మిస్తుండగా వాటిని అడ్డుకోవాలని స్థానికులు ప్రారంభ దశలోనే ఫిర్యాదు చేశారు. అయినా వాటిని అడ్డుకోకుండా రెవెన్యూ అధికారులు నిర్మాణాదారుడికే సహకరించారు. దీంతో రెండు బిల్డింగ్‌ల్లో ఒకటి దాదాపు పూర్తి కావొచ్చింది. మరొకటి స్లాబ్ పూర్తయింది. ఫిర్యాదుదారుల ఒత్తిడి మేరకు తహసీల్దార్ ఈ నిర్మాణాన్ని ఆపేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిర్మాణదారుడు మే 29వ తేదీ 2026న హైకోర్టును ఆశ్రయించి ప్లాట్ నెంబర్ 8లో నిర్మిస్తున్న బిల్డింగ్ 1080.58 చ.మీ స్థలం దక్షిణ భాగం ఇంటి నిర్మాణంపై రిట్ పిటిషన్ వేశారు. WP NO: 16859 OF 2026 ప్రకారంగా నిర్మాణదారుడు ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మేడిపల్లి మండల తహసీల్దర్, మేడిపపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ కమిషనర్ బోడుప్పల్ సర్కిల్-10 అధికారులను రెస్పాండెంట్స్‌గా రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై జూన్ 15లోపు పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఫిజికల్‌గా ఈ భూమి సీలింగ్‌లో ఉన్నది అంటూ రెవెన్యూ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేస్తారా అనేదే ఇక్కడ ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. నిజంగా ఈ భూమిని కాపాడాలనే ఉద్దేశం అధికారులకు లేదని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులే నిర్మాణాదారుడికి సలహాలు ఇస్తున్నారని పేర్కొంటున్నారు. ఎందుకంటే ఇక్కడి సీలింగ్ భూమిలో నిర్మాణం చేపడుతుండగా ప్రారంభ దశలో ఫిర్యాదు చేయగా పనులను ఆపామని తహసీల్దార్ చెప్పుకుంటూ వచ్చారే తప్ప నిర్మాణాన్ని ఆపలేదని చెబుతున్నారు. ఇప్పుడు కూడా ఈ భూమి సీలింగ్‌లో ఉన్నదని కౌంటర్ దాఖలు చేసే అవకాశం కన్పించడం లేదని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా మేడిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 103లోని సర్కారు భూమిలోనూ అక్రమ నిర్మాణాలు చేపట్టగా కొంతమంది ఫేక్ పట్టాలతో హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా వాటిపై కూడా కౌంటర్ దాఖలు చేయలేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులైన స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మూడు నెలల క్రితమే ఫిర్యాదు చేశా..**

**: ముడి మార్టిన్**



శ్రీనివాస హిల్స్ కాలనీలోని ప్లాట్ నెంబర్ 8లో నిర్మాణం చేపడుతున్న రెండు ఇండ్లు ఫిజికల్‌గా సీలింగ్ భూమిలో ఉన్నాయి. దీనిపై మూడు నెలల క్రితం పిల్లర్ల నిర్మాణ దశలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశాను. సీలింగ్ భూమిని పక్క సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తగిన ఆధారాలతో వివరించాను. నిర్మాణ పనులు అడ్డుకున్నట్లు తమకు చెప్పారే తప్ప ఆ పనులు కొనసాగాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఈ భూమి సీలింగ్‌లో ఉన్నదని హైకోర్టులో రిట్ పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలి. ప్రభుత్వ భూములు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యతను గుర్తించాలి.

# సుప్రీం కోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్

**నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో వాదన**

**నేడు విచారణ చేపడతామన్న ఉన్నత న్యాయస్థానం**



**న్యూఢిల్లీ, జూన్11:** మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షీపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జీగా ఉన్నారు.

# సంక్షోభంలో తృణమూల్ కాంగ్రెస్

**రాజ్యసభకు ఎంపీ రాజీనామా ప్రకటన**

**పార్టీని వీడిన ప్రకాశ్ చిక్ బరైక్**





**కోల్‌కతా, జూన్11:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం జూన్ 12, 2026

quicktodaynews.com



## సర్‌పై బీఎల్‌ఏలకు అవగాహన

**మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శిక్షణ శిబిరం**

**శిబిరంలో పాల్గొన్న బోడుప్పల్ కాంగ్రెస్ నాయకులు**





**బోడుప్పల్, జూన్11(క్విక్ టుడే న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివి జన్) కార్యక్రమంపై అవగా హన కల్పించడం కోసం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించిన ప్రత్యేక ట్రైనర్ల ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమం మేడ్చల్ నియోజకవర్గంలోని అంతాయపల్లి ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. సమగ్ర, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. అదేవిధంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 602 పోలింగ్ బూత్‌లకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, నిబంధనలు, బాధ్యతలపై అవగాహన పొందారు. ఈ శిక్షణ శిబిరంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త చందర్ గౌడ్, బుక్యా సుమన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ కుమార్ గౌడ్ గారు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నం తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం..

**ప్రజల ఇబ్బందుల నివారణే లక్ష్యం - కాలువ నిర్మాణం..**


**పినపాక ఆర్ సీ జూన్ 11,( క్విక్ టు డే న్యూస్).**



కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు పక్కన సయ్యద్ సజ్జద్ స్థలంలో గత సంవత్సరంలో వారు మట్టి పోయించుకోగా,వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పక్కనే ఉన్న మరో స్థలంలో నీరు నిల్వ ఉండి సమీప ఇంటి నివాసితులకు ఇబ్బందులు కలిగిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని,స్థల యజమానితో మాట్లాడి నీరు నిల్వ ఉండకుండా కాలువ తవ్వించి పైపులు ఏర్పాటు చేసే పనులను చేపట్టి స్వయంగా సర్పంచ్ పోలేబోయిన సుజాత . మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ , పోలేబోయిన పాపారావు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోసపాటి సత్యనారాయణ మృతికి చిరుమర్తి లింగయ్య నివాళి





**నార్కట్ పల్లి, జూన్ 11(క్విక్ టుడే న్యూస్ ):**

నల్గొండ పట్టణానికి చెందిన దోసపాటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్. వారి నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా దోసపాటి సత్యనారాయణ మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# పరవాడ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డా. హైమావతి

**సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని ఆదేశాలు**





**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. (క్విక్ టుడే న్యూస్):**

పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. హైమావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవల తీరును పరిశీలించారు. అలాగే హెల్త్ యాప్ నిర్వహణ, 'స్టాప్ డయేరియా' కార్యక్రమం అమలు తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఫార్మసీ, ప్రయోగశాల (ల్యాబ్), వార్డులను తనిఖీ చేసి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో వైద్యులు డా. హారిక, డా. జయశ్రీ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎస్. సాయిరాం, పీహెచ్ఎన్ జానకిరామన్, సూపర్వైజర్ ఎం.ఎస్. ప్రసాద్, స్టాఫ్ నర్స్ చైతన్య, ఫార్మసిస్ట్ విజయకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ అన్నపూర్ణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎస్.స్వాతి

**చెంగిచెర్ల, జూన్11(క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) చెంగిచెర్ల డిపో మేనేజర్‌గా ఎస్.స్వాతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు చెంగిచెర్ల డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన కే. కవిత కంటోన్మెంట్ డిపో మేనేజర్‌గా బదిలీ కావడంతో ఆమె స్థానంలో జనగామ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న ఎస్. స్వాతిని బాధ్యతలు తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్. స్వాతి మాట్లాడుతూ.. ప్రయాణికులకు సురక్షితమైన, సమయపాలనతో కూడిన నాణ్యమైన రవాణా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రయాణికుల సంతృప్తే ప్రధాన లక్ష్యమని, డిపో పరిధిలో బస్సుల నిర్వహణ, సమయపాలన, ఆదాయ వృద్ధి, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెంగిచెర్ల డిపోను అన్ని విభాగాల్లో ఆదర్శ డిపోగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, అధికారుల సహకారంతో ముందుకు సాగుతానని స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా డిపోకు చెందిన అధికారులు, ఉద్యోగులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. డిపో అభివృద్ధికి ఆమె నాయకత్వంలో మరింత పురోగతి సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# ఆలయ భూమి అంటూ తప్పుడు ప్రచారం


**కావాలని అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న కొందరు**

**ప్రభుత్వం నుంచి ఎల్ఆర్ఎస్, పర్మిషన్ అనుమతులు**

**ఇంటి నిర్మాణదారుడు జటోత్ శ్రవణ్ ఆవేదన**



**మేడిపల్లి, జూన్11(క్విక్ టుడే న్యూస్):**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్-10 మేడిపల్లి డివిజన్‌లోని అయోధ్యనగర్ కాలనీలో చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ప్లాట్‌పై కొందరు కావాలనే ఆలయ భూమి అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ప్లాట్ యజమాని జటోత్ శ్రవణ్ పేర్కొన్నారు. 1981లో చేసిన లేఅవుట్ ప్రకారం అన్ని పేపర్లు చూసుకొని ప్లాట్ కొనుగోలు చేశానని, కావాలని కొందరు వేధిస్తున్నారని మీడియాకు తెలిపారు. సర్వే నెంబర్లు 51, 52, 53, 54 పరిధిలోని 7.20 ఎకరాల భూమిని 1981లో లేఅవుట్ చేశారని, సర్వే నెంబర్ 50 పార్ట్‌లోని ప్లాట్ నెంబర్ 252లో ఉన్న 201చదరపు గజాల స్థలాన్ని 2023లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. లేఅవుట్‌లో ఆలయానికి కేటాయించినట్లు ఎక్కడా లేదని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎల్ఆర్ఎస్, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పర్మిషన్ తీసుకుని ఇంటి నిర్మాణం చేపడుతున్నాని తెలిపారు. పైసాపైసా కూడబెట్టుకుని సొంతింటి కల నెరవేర్చుకునేందుకు యత్నిస్తుండగా ఇప్పుడు కొంతమంది కావాలనే అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. 1992లో చేసిన లేఅవుట్ తీసుకొచ్చి ఇక్కడ ఆలయ భూమి ఉన్నదని ఇల్లు ఎలా కడుతావంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు ఉన్నా తప్పుడు లేఅవుట్‌తో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. పాత లేఅవుట్‌లో ఎటువంటి పార్కు స్థలాలు, కమ్యూనిటీ హాల్, దేవాలయాలకు సంబంధించిన భూములు లేవని ఆయన తెలిపారు. అన్ని డాక్యుమెంట్లు చూసుకుని ఇంటి స్థలం కొనుగోలు చేసినా, గిట్టని వారు బెదిరించడం సమంజసం కాదని అన్నారు. పేదోడి సొంతింటి కలకు విఘాతం కల్పించొద్దని ఆవేదన వ్యక్తం చేశారు.

# సీఎం సభాస్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ , ఎస్పీ , అధికారులు


**నల్గొండ, కనగల్ జూన్ 11 (క్విక్ టుడే న్యూస్)**

ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు రానున్నందున పర్యట న ఏర్పాట్ల విషయమై గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు సం బంధిత శాఖల అధికారులతో కలి సి నల్గొండ జిల్లా కనగల్ సమీపం లో ఏర్పాట్లను పరిశీలించారు. కనగల్ వద్ద సుమారు 14,500 కోట్ల రూపాయలతోహ్యాం రోడ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకు స్థాపన చేయ నున్న దృష్ట్యా, అలా గే ఇతర అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై, బహిరంగ సభ ని ర్వహణ ఏర్పాట్లు, హ్యాం రోడ్ల పై లాన్ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలిం చారు.ముందుగా కనగల్ మండల కేంద్రం లోని జూనియర్ కళాశాల సమీపం లో వెనకవైపు ఉన్న స్థలాన్ని బ హిరంగ సభ కోసం పరిశీలించారు. అంతేకాక గోదాం పక్కన దేవరకొం డ రోడ్డు వద్ద హ్యాం రోడ్ పైలాన్ ఏ ర్పాటుకై పరిశీలించారు. దీంతోపా టు, బహిరంగ సభ స్థలాన్ని, వాహ నాల పార్కింగ్ స్థలాన్ని, అలాగే హే లిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. దీంతోపాటు, చెట్ల చెన్నారం వద్ద హెలిప్యాడ్ కు,ధర్వేశిపురం వద్ద కూడా హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థ లాలను పరిశీలించారు.ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం, బహిరంగ సభ,హ్యాం రోడ్ల పైలాన్ హేలిపాడు స్థలాలపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి దృష్టి తీసుకు వెళ్లిన తర్వాత బహిరంగ సభ నిర్వహిం చే ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు చ ర్యలు తీసుకుంటామని కలెక్టర్ తె లిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుండి వ చ్చే ప్రజలకు ఇబ్బందులు ముఖ్యం గా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుం డా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎ స్పీతో కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ తో పాటు, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ దర్శనం ఉన్నందున అక్కడ కూడా ఎలాంటి ఇబ్బందు లు ఏర్పడకుండా ట్రాఫిక్ జామ్ కా కుండా వాహనాల మళ్లింపు వంటి వాటిపై కూడా చర్చించారు.బహి రంగ సభ వేదిక, టెంట్లు, కుర్చీలు, అలాగే భారికేడ్లు,సభాస్థలి, పైలాన్ నిర్మాణం తదిత అంశాలపై కలెక్టర్,ఎస్పీలు పరిశీలించా రు. రె వెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీని వాస్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డిఈ గణేష్, ఇతర అధి కారు లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
శుక్రవారం జూన్ 12, 2026 quicktodaynews.com


## కాలిపోయిన బోరు మోటర్ రిపేర్ చేయించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



**జనగామ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్):**
లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో 9,10 వార్డ్ లో కాలిపోయిన బోర్ మోటార్ రిపేర్ చేయించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బండారి మమత అశోక్, గ్రామ పంచాయతీ కారాబర్ చెరుకు అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నెల్లుట్ల గ్రామంలో 5,6 వార్డులలో ముమ్మరంగా సాగుతున్న రోడ్డు పనులు



**జనగామ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్):**
లింగాల గణపురం మండలం
నెల్లుట్ల గ్రామంలో 5,6 వార్డ్ లో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి రోడ్డు వేయడానికి రోడ్డు చదునుచేయబడినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, వార్డ్ మెంబర్స్ బొజ్జం సునీత ప్రభాకర్, కాలనీ ప్రజలు ఇస్తపురం శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, ఏదునూరి యాదగిరి, వెంకటేష్, మిడతపల్లి నరసయ్య, గ్రామ పంచాయతీ కారాబర్ చెరుకు అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్టీసీ బస్టాండ్, డిపోను తనిఖీ

### చేసిన ఎండీ నాగిరెడ్డి ప్రయాణికులతో ముఖాముఖి!





**జనగామ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు స్థానిక డిపోను తెలంగాణ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ ఆవరణను పరిశీలించిన ఎండీ.. అక్కడ వేచి ఉన్న మహిళా ప్రయాణికులతో కాసేపు ముచ్చటించారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఎలా అందుతోందని, ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దీనితో పాటు బస్టాండ్‌లో ప్రయాణికులకు కల్పిస్తున్న కనీస వసతులపై అధికారులతో సమీక్షించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, డిపో పరిధిలో సేవల నాణ్యతను మరింత పెంచాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఉష మరియు సిబ్బందిని ఎండీ నాగిరెడ్డి ఆదేశించారు.

## జనగామ జిల్లా శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో 4వ మహా గిరి ప్రదక్షిణ

**జనగామ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి సన్నిధానంలో స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ విదియ పురస్కరించుకుని, రాబోయే మంగళవారం (16-06-2026) రోజున 4వ మహా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ఈ పవిత్రమైన గిరి ప్రదక్షిణ కార్యక్రమం మంగళవారం ఉదయం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. కావున భక్తులందరూ కూడా ఈ నాలుగవ మహా గిరి ప్రదక్షిణలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకులు మరియు నిర్వాహకులు పిలుపునిచ్చారు. సిద్ధేశ్వరుడు కొలువై ఉన్న ఈ పవిత్ర కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి, స్వామి వారిని సేవించి, తరించాల్సిందిగా కోరారు.



## తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి

# 12 వందల కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం ఇది

- రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్ర
- అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖ పై సీఎం రివ్యూ లేదు
- మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారు
- ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చు
- వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు ఇవ్వాలి
- రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుంది





**నల్గొండ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్)**

వ్యవసాయరంగాన్ని, రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టటంతో పాటు వారి నుంచే తరుగు పేరుతో వెయ్యి కోట్లకు పైగా కప్పం కట్టించుకున్న సిగ్గులేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన మండిపడ్డారు. నల్గొండ లో ఏర్పాటు చేసిన రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత మాట్లాడారు. ప్రభుత్వానికి ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ శాఖపై రేవంత్ రెడ్డి కనీసం రివ్యూ చేయలేదని విమర్శించారు. రైతులకు మేలు జరగాలంటే వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన సౌకర్యాలు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు.

### రైతుల నుంచి 12 వందల కోట్ల కప్పం

రేవంత్ రెడ్డి సర్కార్ లో రైతులు విలవిలలాడుతున్నారని కవిత అన్నారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, యూరియ లేక, ధాన్యం కొనుగోళ్లు లేక, సాగు నీళ్లు లేక అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాల్సి ఉండగా సిగ్గు లేకుండా ఉల్టా వారి నుంచే కప్పం కట్టించుకుంటున్నారని అన్నారు. క్వింటాల్ కు 6 కిలోల తరుగు తీస్తూ, రవాణా ఛార్జీలు రైతులపైనే వేస్తూ దాదాపు 12



వందల కోట్లు రైతుల నుంచి వసూలు చేయటం దారుణమని కవిత అన్నారు. రైతుల కష్టాలను తీర్చాల్సిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు వ్యవసాయ శాఖపై కనీసం ఒక్కసారి కూడా రివ్యూ చేయలేదన్నారు. బకాయి పడిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 36 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని వారిని గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని కవిత కోరారు. రైతు కూలీలకు కూడా ప్రభుత్వం ఇస్తామన్న 12 వేలు ఇవ్వాలన్నారు. రాజకీయ అవసరాలు ఉన్నప్పుడే మాత్రమే రైతు భరోసా వేస్తామంటే రైతులు అన్ని విషయాలు గమిస్తారని...సరైన సమయంలో బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో రైతులు సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని కవిత అన్నారు. ఇక్కడ రిజర్వాయర్లు కట్టాలని కోరినప్పటికీ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ రిజర్వాయర్లు ఉంటే నల్గొండ లో కాలువలు ఉన్నాయన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా పాలమూరు నీళ్లు వచ్చే అంశమే తప్ప నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లిచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. దిండి ప్రాజెక్ట్ సోర్స్ పాయింట్ ను మార్చి నల్గొండ, పాలమూర మధ్య వివాదం లేకుండా చేయాలన్నారు. అసైన్డ్ భూములకు



పట్టాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్...ఇప్పుడు అసైన్డ్ భూములను పరిశ్రమ పేరుతో లాక్కుంటుందని మండిపడ్డారు. జిల్లాకు చెందిన మంత్రి ఒకరు వందల ఎకరాల అసైన్డ్ భూములను కొని పెట్టుకుంటున్నారని...ఎన్నికల చివరి ఏడాది అసైన్డ్ భూములకు ప్రభుత్వం రైట్స్ ఇస్తుందని ఆయన ఇదంతా చేస్తున్నారని చెప్పారు. అసైన్డ్ భూములను కాపాడుకోవాల్సిన అవసరముందని...అందుకు ప్రజలంతా పోరాటానికి సిద్ధం కావాలని కవిత పిలుపునిచ్చారు.

### ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్ర

రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ ను ఎత్తివేసే కుట్ర చేస్తోందని కవిత అన్నారు. రైతు డిస్కం పేరుతో చేస్తున్న ఈ ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాల్సిన అవసరముందని చెప్పారు. కొత్త డిస్కం ను ఏర్పాటు చేసి ఇప్పుడు ఉన్న వాటిలో ఒక డిస్కం ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతు డిస్కంను ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఏర్పాటు చేయాలని ప్రయత్నించటం ద్వారానే అందులో కుట్ర ఉన్న విషయం అర్థమవుతుందన్నారు. ఈఆర్సీ పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేయటం కారణంగా ఆ విషయం బయటకు తెలిసిందని కవిత గుర్తు చేశారు. రైతు డిస్కం ను వ్యతిరేకిస్తూ రైతులంతా ఈఆర్సీకి ఫిర్యాదు చేయాలని కోరారు.

### వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి

వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుండటంపై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యధిక మంది ఆధారపడుతున్న ఈ రంగంలో సమూల మార్పులు తేవాల్సి ఉందన్నారు. వ్యవసాయం యోగ్యంగా లేకపోవటంతో చాలా మంది రైతులు ఈ రంగాన్ని వీడుతున్నారంటూ వస్తున్న నివేదికలు ఆవేదన కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని కవిత అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలన్నీ వ్యవసాయ రంగానికి ఇవ్వాలన్నారు. ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు ఎన్ని సౌకర్యాలు కల్పిస్తారో వ్యవసాయ రంగానికి కూడా అన్ని సౌకర్యాలు సిద్ధం చేసి ఉంచాలని చెప్పారు. నాలుగు పైసలు బిచ్చం వేసినట్లు చేసి ఏదో దయ చూపుతున్నట్లు చేస్తే మార్పు రాదని అన్నారు. పసిబిడ్డను కాపాడినట్లు వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకు కావాల్సిన సమగ్ర కార్యాచరణ తెలంగాణ రక్షణ సేన వద్ద ఉందని కవిత అన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి మార్కెట్ కల్పించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు బ్రాండ్ క్రియేట్ చేయాలని చెప్పారు. ఎంపీగా ఉన్న సమయంలో జగిత్యాల మామిడి పండ్లకు బ్రాండ్ క్రియేట్ చేసి డిమాండ్ పెరిగేలా తాను చేశానని కవిత చెప్పారు. వరి కాకుండా ఇతర పంటలు వేయాలని చెబుతున్న ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగా మళ్లీ భారీ ఎత్తున వరి ధాన్యం పండుతుందని...ఆ ధాన్యాన్ని కొనలేక ప్రభుత్వం మరోసారి చేతులేత్తేసే పరిస్థితి వస్తుందని కవిత చెప్పారు. అందుకు పంటల మార్పిడి విషయంలో ప్రభుత్వం శ్రద్ధతో పనిచేయాలని కోరారు. వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేసే కార్యాచరణ తమ వద్ద ఉందని కవిత అన్నారు. రైతు కాలనీలు, పార్టీలతో సంబంధం లేకుండా రైతు సంఘాలు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు.

### సమావేశంలో పది తీర్మానాలు

రౌండ్ టేబుల్ సమావేశంలో పది తీర్మానాలను ఆమోదించినట్లు కవిత చెప్పారు. వాటిని చదివి వినిపించారు. 1. రైతు డిస్కం వద్దు, 2 యూరియ యాప్ తీసేయాలి, 3 బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలి.
4 కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలి. 5 రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలి. 6. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 7. మూసీ కాలుష్యాన్ని నివారించాలి. 8 నిమ్మ, బత్తాయి రైతులకు అండగా ఉండాలి.9 పత్తి రైతుల సమస్యలను పట్టించుకోవాలి. 10 రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలి. ఈ పది తీర్మానాలను ఆమోదించామని అన్నారు.

### రెండు లక్షల ఉద్యోగాలివ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే పని మొదలుపెట్టాలని కవిత కోరారు. 5 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు కాకుండా 20 వేల పోస్టులకు పెంచాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు 15 లక్షల మంది ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతూనే ఉంటారని అన్నారు. జీపీఓ, గ్రూప్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు వేయాలన్నారు. ఎస్సై జాబ్ కు 35 ఏళ్ల ఏజ్ రిలాక్సేషన్ ఎలా ఉందో కానిస్టేబుల్ జాబ్ కు కూడా అదే విధంగా ఇవ్వాలని కోరారు. జీవో 46 ను వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు మేలు చేయాలన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన భూమి కోసం జులై 2 పెద్ద ఎత్తున భూపోరాటం చేయనున్నట్లు కవిత తెలిపారు. ఆ రోజు ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటామని...ఈ పోరాటానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు.

### బత్తాయి రైతుల కష్టాలను తీర్చాలి

నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు చాలా కష్టాల్లో ఉన్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక రైతులు చాలా మంది బత్తాయి రైతుల బాధలను వివరించటంతో వారి కష్టాలను తెలుసుకునేందుకు స్వయంగా మాడుగుల మండలంఇందుగుల గ్రామంలో బత్తాయి తోటను పరిశీలించారు. రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ లో బత్తాయి, నిమ్మ, పత్తి రైతుల కష్టాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని కవిత కోరారు. ముఖ్యంగా వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. బత్తాయి రైతుల కష్టాల తీరే వరకు వారి తరఫున పోరాటం చేస్తామని చెప్పారు.

### పార్టీ జెండా ఆవిష్కరణ

రౌండ్ టేబుల్ సమావేశానికి ముందు నల్గొండలోని క్లాక్ టవర్ సర్కిల్ వద్ద పార్టీ జెండాను కవిత ఆవిష్కరించారు. తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
శుక్రవారం జూన్ 12, 2026
quicktodaynews.com


## "పిల్లలను ఆటల నుండి దూరం చేయొద్దు"

### ఆటలు పిల్లల హక్కు

**తొర్రూరు, జూన్ 11(క్విక్ టుడే న్యూస్)**



పిల్లల జీవితంలో ఆటలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని, వారు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా దృఢంగా ఎదగడానికి ఆటలు సంపూర్ణంగా దోహదం చేస్తాయని అందుచేత విద్యాభ్యాసంలో భాగమైన ఆటలను పిల్లలకు దూరం చేయొద్దని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనికెన కుమారస్వామి సూచించారు.జూన్ 11, "అంతర్జాతీయ ఆటల దినోత్సవం" సందర్భంగా బుధవారం నాడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ ఆటలు మనసుకు ఉత్సాహాన్ని, శరీరానికి శక్తిని అందిస్తాయని, మైదానాల్లో నేర్చుకునే పాఠాలు తరగతి గదిలో దొరకవని, పుస్తకాల్లోని థియరీలు ప్రాక్టికల్ గా అనుభవించినపుడే పరిపూర్ణమైన జ్ఞానం లభిస్తుందని దొనికెన వివరించారు.నేడు తల్లిదండ్రులు గానీ, సమాజం గానీ, విద్యా సంస్థలు గానీ, వ్యవస్థవన్నీ కూడా మార్కులు, ర్యాంకులు, గ్రేడుల మీద దృష్టి పెట్టి ఆటపాటలను పట్టించుకోవడం లేదని, దీని కారణంగా పిల్లల్లో విపరీతమైన వత్తిడులు పెరిగి రకరకాల అనర్థాలకు, విపరీత ధోరణులకు దారి తీయవచ్చని దొనికెన హెచ్చరించారు.పిల్లల దైనందిన కార్యక్రమాల్లో కనీసం రోజుకు ఒక గంట నుండి రెండు గంటల వరకు వారికి నచ్చిన ఆటలు ఆడుకోవడానికి తప్పకుండా అవకాశం ఇవ్వాలని లేనిచో పిల్లలు శారీరకంగా కానీ, మానసికంగా కానీ సక్రమంగా అభివృద్ధి చెందలేరని ఆయన తెలిపారు.పిల్లలు అన్ని విధాలా ఎదిగే క్రమంలో ఆటలు కూడా సహకరిస్తాయని, ఆటలతో పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సంఘీభావం, సానుకూల దృక్పథం, స్నేహభావం, వ్యక్తిత్వ వికాసం, భావావేశాలను అదుపులో పెట్టుకోవడం లాంటి ఎన్నో మంచి మంచి లక్షణాలతో పాటు శరీరంలోని అన్ని అవయవాలు దృఢత్వంగా, ఆరోగ్యంగా తయారు కావడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా రోగాల బారి నుండి కాపాడుకోవచ్చని కుమారస్వామి సూచించారు.ఆటలతో ఎన్నో రకాల ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నందున ప్రభుత్వం కూడా ఈ దిశగా పగడ్బందీ ప్రణాళికలు, నియంత్రణలు,నియమాలు రచించి, తప్పక అమలు అయ్యేలా చూడాలని, అందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పాఠశాలల్లో తగిన సౌకర్యాలు, ఏర్పాట్లు, మైదానాలు, కోచ్ లను, క్రీడా పరికరాలను,ఆట వస్తువులను, తదితర సామాగ్రిని అందుబాటులో ఉండునట్లు పర్యవేక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఆటలకు చదువుతో పాటుగా తప్పకుండా అవకాశం ఇవ్వాలని, ఆటలు పిల్లల హక్కని, దానిని ఎవరూ కూడా కాలరాయకూడదని సమాజానికి, విద్యా సంస్థలకు, తల్లిదండ్రులకు, వివిధ వ్యవస్థలకు దొనికెన విజ్ఞప్తి చేశారు.

### బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులుగా

## జలగం ప్రవీణ్ నియామకం



**జనగామ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం సముద్రాల గ్రామానికి చెందిన జలగం ప్రవీణ్ ను బిఎస్ పి జనగామ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ నియామక పత్రాన్ని అందించారు.2019 నుండి గ్రామస్థాయిలో బహుజన వాదాన్ని బలోపేతం చేస్తూ మండల అధ్యక్షులుగా, నియోజవర్గ అధ్యక్షులుగా పార్టీకి అందిస్తున్న సేవలకు గాను జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఈ సందర్భంగా ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపాడు.

ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనార్టీ మరియు అగ్రవర్గాల పేద ప్రజలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అనీ, యువత రాజకీయాలకు రావాలని పిలుపునిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేర్లతో ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు.సామాజిక సమన్యాయం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమని మహనీయుల ఆశయాల కొరకు జిల్లాలో బహుజన వాదం బలోపేతంకై శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.

### మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో

## ఉచిత కంటి పరీక్షల శిబిరం

### మున్సిపల్ చైర్మన్ జామ్ రవి ఆధ్వర్యంలో

### మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్

**మేడ్చల్ జూన్ 11**



మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలో గురువారం మున్సిపల్ చైర్మన్ జాము రవి , 6వ వార్డు కౌన్సిలర్ , ర్యాకల నీరజ్ గౌడ్ ఆధ్వర్యంలో సరోజినీ దేవి హాస్పిటల్ వైద్య బృందం ద్వారా గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినవి.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించిం చుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచ నలు అందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మేనేజర్ ఉషా ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ ,మోహన్ సింగ్, దేవేందర్, సుభాష్, బిల్ కలెక్టర్లు గ్రామ ప్రజలు ఉచిత కంటి పరీక్ష లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ చైర్మన్ జామ్ రవికి ప్రజలు శుభాకాంక్షలు తెలిపినారు.

# తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో ఆశాల పాత్ర కీలకం

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్

### మణుగూరు, జగన్నాధపురంలలో ఘనంగా ఆశా డే కార్యక్రమం





**పినపాక ఆర్సీ జూన్ 11(క్విక్ టు డే న్యూస్):**

మణుగూరు, జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గురువారం ఆశా డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్, ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో ఆశాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన అంతర ఇంజెక్షన్, ఛాయ మాత్రలు,మాలా-ఎన్, మాలా-డి,నిరోధ్ వంటి సేవలను అర్హులైన దంపతులకు అందించాలని సూచించారు. పిల్లల మధ్య తగిన విరామం ఉండేలా ప్రోత్సహించాలని తెలిపారు.గర్భిణీలలో అధిక ప్రమాద లక్షణాలు ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేయాలని,గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.మాతృ మరణాల రేటు (ఎం ఎం ఆర్) శిశు మరణాల రేటు ( ఐ ఎం ఆర్) తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాధారణ ప్రసవాలను పెంచి, అవసరం లేని సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా కృషి చేయాలని సూచించారు.ప్రతి గర్భిణికి సమయానికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలు సమతుల్య ఆహారం తీసుకోవాలని అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయా లని సూచించారు.వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రోజుకు సరిపడా నీరు త్రాగాలని, మధ్యాహ్న వేళల్లో అవసరం లేనప్పుడు బయట తిరగవద్దని సూచించారు. ప్రతిరోజూ నడక, యోగా,వ్యాయామం చేయడం ద్వారా మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆరోగ్య, వెల్‌నెస్ కార్యకలాపాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. వర్షాకాలంలో విరేచనాల వ్యాధుల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.అలాగే జూన్ 28 వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను పూర్తిగా గుర్తించి, ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికలలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, అర్హులైన బాలికలకు టీకాలు అందేలా చూడాలని సూచించారు.ప్రస్తుత వర్షాకాలం మరియు మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు మరియు విరేచనాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డా. తుకారాం రాథోడ్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,నీరు నిల్వ ఉండకుండా చూడడం,దోమల నివారణ చర్యలు పాటించడం, తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి వినియోగించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించ వచ్చని తెలిపారు.ఏవైనా జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టాటర్లు, ప్రతాప్,హరీష్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు

### అగ్రవర్ణాల పాలనకు చరమగీతం పాడుతాం -- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్

### జూలై 5న భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరికి జనగామ జిల్లా నుంచి 10 వేల మందిని తరలించాలి -- జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం





**జనగామ, జూన్ 11 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ కండువా కప్పుకుని టీఆర్పీలో చేరారు. వారిని మాధం రజిని కుమార్ యాదవ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న అగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యాన్ని అంతం చేసి, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.రాష్ట్ర సంపదను సృష్టించే బహుజన వర్గాలకే రాజకీయ అధికారం దక్కాలని, అదే సామాజిక న్యాయానికి నిజమైన నిర్వచనమని పేర్కొన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు ఐక్యంగా నిలిస్తే తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు తీసుకురావడం ఖాయమన్నారు.జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ జూలై 5న భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరి సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా నుంచి కనీసం 10 వేల మందిని సభకు తరలించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.సభ విజయవంతం కోసం జిల్లా నాయకులు, మండల నాయకులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ప్రతి మండలానికి ఒక ఇంచార్జిని నియమిస్తూ ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. సభ ప్రచారం, ప్రజల సమీకరణ, రవాణా ఏర్పాట్లు, సోషల్ మీడియా ప్రచారం వంటి అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న పలువురు నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి రాజ్యాధికార లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని నాయకత్వం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోలు రాజు, కృష్ణ, సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్, హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ,జనగామ జిల్లా నాయకులు దిలీప్,బబ్లు, కృష్ణ, విష్ణు, జలిల్, రమేష్, లింగం, రాజ్ కుమార్, నర్సింమా రావు, రాణి, మురళి, కిరణ్,మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ రామభద్ర క్షేత్రాన్ని సందర్శించిన

## రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మెన్

**మేడ్చల్ జూన్ 11**

శామీర్ పేట : శ్రీ రామభద్ర క్షేత్రాన్ని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మెన్ బసవ రాజు శ్రీనివాస్ సందర్శించారు. గురువారం తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మెన్ బసవ రాజు శ్రీనివాస్ తూంకుంట లోని శ్రీ రామభద్ర క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధి కి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ రామభద్ర క్షేత్రం నిర్వాహకులు పండరి సంతోష్ కుమార్ సంస్కృత సోదరులు మహాదేవ శర్మ బసవరాజు శ్రీనివాస్ కి తీర్థ ప్రసాదం అందజేశారు. శేష వస్త్రం తో సత్కరించారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

CINEMA

QUICK TODAY

quicktodaynews.com







## బాలయ్య కొత్త చిత్రం.. ఎన్బీకె 111 టీజర్

గాడ్ ఆఫ్ మాసెస్.. ఈ ట్యాగ్ కి అర్హత ఉన్న ఏకైక టాలీవుడ్ నటుడు నందమూరి నటసింహం బాలకృష్ణ మాత్రమే. అసలు మాస్ అంటే బాలయ్య.. బాలయ్య అంటే మాస్. మాస్ కా బాప్ లాంటి సినిమా చేయడం బాలయ్య స్టైల్. సింహా, లెజెండ్, అఖండ లాంటి సినిమాల్లో బాలయ్యలోని కొత్త మాస్ హీరోని చూపించాడు బోయపాటి. ఇక బాలయ్య వింటేజ్ మాస్ మొత్తం చూపించారులే అనుకునే టైమ్ లో బాలయ్య మాస్ దాహం మాత్రం ఇప్పట్లో తీరేది కాదని సరికొత్త మాస్ ని పరిచయం చేసాడు దర్శకుడు గోపిచంద్ మలినేని. లేటెస్ట్‌గా వచ్చిన ఎన్బీకె 111 టీజర్ చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. ఈసారి వింటేజ్ బాలయ్యను కాకుండా.. న్యూ ఏజ్ బాలయ్యను చూపించాడు. ఈ టీజర్ చూస్తే.. స్టైలిష్ లుక్‌తో బాలకృష్ణ మాస్‌ను 'జెన్`జీ' ట్రెండ్‌కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయబోతున్నాడు గోపీచంద్. దానికి తోడు.. బాలయ్య అంటే ఊగిపోయే తమన్, మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పూనకాలు తెప్పించాడు. ఏదేమైనా.. గాడ్ ఆఫ్ మాసెస్ అంటే ఆ మాత్రం ఉంటది మరి!

## మీరే నా సర్వస్వం.. సార్

### భారతీరాజాను తలచకుంటూ రాధిక ఉద్వేగం

దిగ్గజ దర్శకుడు భారతీరాజా తో నటి రాధికకు విడదీయరాని అనుబంధం ఉంది. భారతీరాజాను తన గురువుగా భావించే రాధిక సందర్భం వచ్చినప్పుడల్లా ఆయనపై ఉన్న అభిమానాన్ని వెల్లడిస్తూనే ఉంటారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నానంటూ తాజాగా వరుస పోస్టులు పెట్టారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. 'మీరే నా సర్వస్వం..' అని రాసుకొచ్చారు. ఆయన లేరని తెలిసి తన హృదయం ముక్కలైందన్నారు. నన్ను తీర్చిదిద్దిన వ్యక్తులు ఇద్దరు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం వాళ్లే. ఒకరు నా తల్లి, మరొకరు నా గురువు భారతీరాజా. ఒక్క ఏడాదిలోనే వీళ్లిద్దరినీ నేను కోల్పోయాను. ఈ వేదనను మాటల్లో వివరించలేకపోతున్నాను. ఏం చెప్పాలో కూడా అర్థం కావడం లేదు. హృదయం బరువెక్కింది. నా బాధను అర్థం చేసుకుని, నాతో పాటు నిలబడి, అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. వారి జ్ఞాపకాలు, వారు నాకు నేర్పిన జీవిత పాఠాలు నాతో ప్రయాణిస్తూనే ఉంటాయని రాసుకొచ్చారు. ఇక సినీ వేడుకల్లో భారతీరాజా అంటే తనకు ఎంత ఇష్టమో చెప్పిన వీడియోను ఆమె పంచుకున్నారు. 'భారతీరాజా సర్.. విÖరే నా సర్వసం. విÖ ఆత్మకు శాంతి చేకూరాలి' అని క్యాప్షన్ పెట్టారు. రాధికను ఇండస్ట్రీకి పరిచయం చేసింది భారతీ రాజానే. 1977లో వచ్చిన తమిళ మÖవీ '16 వయథినిలే'తో దర్శకుడిగా మారిన ఆయన తన రెండో సినిమా 'కిళక్కే పొగమ్ రైల'తో రాధికను నటిగా కోలీవుడ్‌కు పరిచయం చేశారు. ఆ సినిమా హిట్ కావడంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఆమెను స్టార్ హీరోయిన్‌గా తీర్చిదిద్దిన గురువుగా భారతీరాజాపై రాధికకు అపారమైన గౌరవం ఉంది. ఆయన కూడా తన విజయాల్లో రాధిక భాగమని ఎప్పుడూ చెప్పేవారు. ఇటీవల కూడా రాధిక ఆయన్ని కలవగా.. ఆమె నటించిన 'తాయ్‌కిళవి'కి నేషనల్ అవార్డు వస్తుందని ప్రోత్సహించారు. 'వస్తే విÖ పాదాల దగ్గర పెడతాను' అని ఆమె తన గురువుపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రాధిక షేర్ చేసిన పోస్టులు వైరల్ అవుతున్నాయి.




## సింగీతం.. దర్శక భీష్మాచార్యులు

### సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి



తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఒకవైపు ఆనాటితరానికి ప్రతినిధిగా నిలిచిన సింగీతం మరోవైపు ఈతరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్.. వీరి కాంబో ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. అలాగే ఈ చిత్రానికి, నాకెంతో ఇష్టమైన దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించడం మరింత ఉత్సాహాన్ని కలగజేస్తుంది' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇందులోభాగమైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



## ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్

న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యాa`టక్రెస్‌గా ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మÖవీస్ ఫ్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీస్‌తో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ` రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది. రవితేజకు భార్యగా కావేరి పాత్రలో కనిపించబోతుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఫిల్మ్. షూటింగ్ కంప్లీట్ కావడంతో సెట్స్‌లోని పిక్స్ సోషల్ విడయాలో పంచుకుంది ప్రియ. అలాగే దూత సీక్వెల్‌లోనూ కంటిన్యూ కాబోతుంది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com